TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 367 | బుధవారం 13-08-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## కోమటిరెడ్డి కాదు కోతలరెడ్డి

### మంత్రి కోమటిరెడ్డిపై ప్రశాంత్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్, ఆగస్టు 12:** మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన పేరు కోమటి రెడ్డి కాదని కోతల రెడ్డి అని ఎద్దేవా చేశారు. మంత్రి కోమటిరెడ్డి సోమవారం సచివాలయంలో తనపై చేసిన వ్యాఖ్యలపై మంగళవారం ప్రశాంత్‌రెడ్డి ప్రతిస్పందించారు. మంత్రి కోమటిరెడ్డికి పిచ్చి లేచిందని, ఆయన మెదడు–నాలుక మధ్య కనెక్షన్ కట్ కావడం వల్లే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుబాయికెళ్లి బోటులో షికారు, ఎస్ఎల్‌బీసీ పేరుతో అమెరికాకెళ్లి పార్టీలు చేసుకోవడం తప్పా.. వెంకట్ రెడ్డి ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ఆయన తెలివి తక్కువ తనం వల్లే ఎస్ఎల్‌బీసీ కూలిపోయిందన్న వేముల.. ఇప్పటికీ నాటి ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను బయటకు తేలేకపోయిన అసమర్థుడని ఎద్దేవా చేశారు. గత రెండేళ్లలో ఆర్ అండ్ బీ మంత్రిగా ఆయన ఒక కొత్త గుంత పూడ్చింది లేదూ ఇటుక పేర్చింది లేదన్నారు.

## అభిశంసన ప్రక్రియ షురూ

### జస్టిస్ వర్మ తొలగింపు అంశంలో ముగ్గురితో కమిటీ వేసిన లోక్‌సభ స్పీకర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12 :** నివాసంలో భారీగా నగదు బయటపడిన వ్యవహారంలో న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు సంబంధించిన ప్రక్రియను లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రారంభించారు. ఆయనపై వచ్చిన అభియోగాలపై విచారణ జరపడానికి ముగ్గురు సభ్యులతో ఆయన ఒక కమిటీని నియమించారు. న్యాయమూర్తుల (విచారణ) చట్టం – 1968లోని సెక్షన్ 3(2) కింద ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మణీంద్రమోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు న్యాయవాది బీవీ ఆచార్య సభ్యులుగా ఉన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మను బాధ్యతల నుంచి తప్పించాలంటూ లోక్‌సభ, రాజ్యసభకు చెందిన 146 మంది ఎంపీల నుంచి గత నెల 21న నోటీసులను స్పీకర్ స్వీకరించారు. మంగళవారం దీనిపై కమిటీ ఏర్పాటుకు ఆయన నిర్ణయం తీసుకున్నారు. "కమిటీ వీలైనంత త్వరగా తన నివేదిక ఇస్తుంది. విచారణ కమిటీ రిపోర్టు చేతికి వచ్చేవరకు జస్టిస్ వర్మ తొలగింపునకు సంబంధించిన ప్రతిపాదనన పెండింగ్‌లో ఉంటుంది." అని ఓంబిర్లా తెలిపారు.

## సంజయ్.. సారీ చెప్పండి!

**బండి సంజయ్‌కి కేటీఆర్ లీగల్ నోటీసు**

**'ట్యాపింగ్'లో నాపై నిరాధార ఆరోపణలు**

**వారంలో క్షమాపణ చెప్పకపోతే చర్యలు: కేటీఆర్**

**ఆట మొదలైంది: సంజయ్**



**హైదరాబాద్/న్యూఢిల్లీ, ఆగస్టు 12**

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు తానే బాధ్యుడినంటూ సంజయ్ తనపై నిరాధార ఆరోపణలు చేశారని, దాంతో తన పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగిందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఏడు రోజుల్లోగా తనకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో తనపై, తన కుటుంబ సభ్యులపై నిరాధార ఆరోపణలు చేయకుండా ఉండాలని బండి సంజయ్‌కి సూచించారు. లేదంటే ఆయనపై చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్ పంపిన నోటీసులపై 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. "ఆట మొదలైంది. లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు. నిజం ఒక సింహం.. దానిని విడిచిపెడితే అది తనను తాను రక్షించుకుంటుంది. ఫోన్ ట్యాపింగ్ ద్వారా జీవితాలను నాశనం చేసిన నేరస్తులు బయటపడతారు. సత్యమేవ జయతే" అని సంజయ్ పోస్ట్ చేశారు.

## బీఆర్ఎస్ బీసీ సభ వాయిదా

**కరీంనగర్ :** ఈ నెల 14వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన బీసీ సభ వాయిదా పడింది. ఈ నెల14 నుంచి 17వ తేదీ వరకు అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో అతి భారీ వర్షా లు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ హెచ్చ రికలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకు న్నట్లు మాజీమంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. ఈ సభ తదుపరి నిర్వహణ తేదీని త్వరలో ఖరారు చేస్తామని వెల్లడించారు.

**క్షమాపణ చెప్పాకే సభపెట్టాలి: మేడిపల్లి సత్యం**

రాష్ట్రంలోని బీసీలకు క్షమాపణలు చెప్పిన తర్వాతనే బీఆర్ఎస్ పార్టీ బీసీ సభ పెట్టుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హితవు పలికారు. పదేళ్ల పాలనలో బీసీలను పట్టించుకున్న పాపాన పోని ఆ పార్టీ నేతలకు బీసీ సభ పెట్టడానికి ఏం అర్హత ఉందని ఆయన ప్రశ్నించారు.



**ఎడతెరిపిలేని వానతో స్తంభించిన జనజీవనం**

**వరంగల్ నగరంలో ఇంట్లోకి చొచ్చుకొచ్చిన వరద నీటిలో మునిగి ఓ వృద్ధురాలు మృతి**

**జనగామ పెద్దవాగులో కొట్టుకొచ్చిన మృతదేహం**

**నేడు, రేపు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు**

**ఐదు జిల్లాల్లో పాఠశాలలకు సెలవులు**

**ఐటీ ఉద్యోగులకు వర్క్‌ఫ్రంహోం.. హైడ్రా సూచన**

# ఓరుగల్లు.. అతలాకుతలం!

### భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం.. ఇద్దరి మృతి.. ఇద్దరు గల్లంతు

**వరంగల్ :** ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షంతో ఓరుగల్లు అతలాకుతలమైంది. సోమవారం అర్ధరాత్రి తర్వాత మొదలైన వానతో వరద ఉప్పొంగి లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రాకపోకలు నిలిచిపోయి.. జనజీవనం స్తంభించింది. ఇళ్లలో నిత్యావసరాలు, సామగ్రి తడిసిపోయాయి. వరంగల్ నగరంలోని కాశికుంట వాంబే కాలనీలో ఇంట్లోకి చొచ్చుకువచ్చిన వరద నీటిలో మునిగి.. పసునూటి బుచ్చమ్మ అనే వృద్ధురాలు మృతి చెందారు. సోమవారం అర్ధరాత్రి మొదలైన కుంభ వృష్టి సుమారు మూడు గంటల పాటు కొనసాగింది. లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు చెరువుల్లా మారాయి. వరద అంతకంతకూ పెరిగిపోతుండటంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపారు. అంతా ఇంటి డాబాలపైకి ఎక్కారు. గుడిసెలు, రేకుల ఇళ్లలోని వారు వరద మొదలవగానే ఇళ్లు విడిచి ఎత్తయిన ప్రాంతాలకు వెళ్లిపోయారు. సహాయక చర్యలు చేపట్టిన విపత్తు నిర్వహణ సిబ్బంది వందలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరద బా?ధితుల కోసం ఐదు చోట్ల శిబిరాలు ఏర్పాటు చేశారు. వరంగల్ రైల్వేస్టేషన్‌లోకి భారీగా వరద చేరి పట్టాలు మునిగిపోయాయి. తర్వాత మెల్లగా వరద తగ్గడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగలేదు. మరోవైపు భారీ వర్షాలతో ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలతోపాటు పలు ప్రాంతాల్లో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో చిలుకల వాగు ఉధృతితో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సంగారెడ్డి జిల్లాలో వందల ఎకరాల్లో పంట పొలాలు నీటమునిగాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సింగరేణి ఓపెన్ కాస్టుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఇక హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలు నిండిపోవడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. దీనితో హైదరాబాద్ నగరం పరిధిలో మూసీ నదిలో వరద పెరిగింది. ముందుజాగ్రత్తగా ముసారాంబాగ్ బ్రిడ్జిని తాత్కాలికంగా మూసివేశారు. కాగా, వరంగల్ జిల్లాలో భారీ వర్షాలకు ఆకేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఇక్కడి పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పశువుల కాపరి కందికట్ల ఉప్పలయ్య (65) ఆకేరు వరదలో గల్లంతయ్యారు. సంగారెడ్డి జిల్లా యూసుఫపూర్ శివారులోని బ్రిడ్జిని దాటుతుండగా శ్రీనివాస్ అనే వ్యక్తి నీటి ఉధృతిలో కొట్టుకుపోయారు. మరోవైపు జనగామ జిల్లా రఘునాథపల్లి రైల్వే ట్రాక్ సమీపంలోని పెద్దవాగులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకువచ్చింది. ఆ మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు.. అతడికి సుమారు 40–45 ఏళ్ల వయసు ఉంటుందని తెలిపారు.

## అన్నదమ్ములమని మాట ఇచ్చినప్పుడు తెలియదా?

**రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఇచ్చినప్పుడు.. మాకు మంత్రి పదవులిస్తే తప్పేంటి..?**

**అధిష్ఠానాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**



**నల్లగొండ, ఆగస్టు 12**

రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఇచ్చినప్పుడు తమ అన్నదమ్ముళ్లకు మంత్రి పదవులిస్తే తప్పేంటని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ప్రశ్నించారు. తనను పార్టీలోకి ఆహ్వానించినప్పుడు.. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండోసారి మాట ఇచ్చినప్పుడు తాము ఇద్దరమూ అన్నదమ్ములమని తెలియదా...? అని నిలదీశారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ఎలగలగూడెంలో మంగళవారం గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో తనకు మంత్రి పదవి ఇవ్వాలనే అంశంపై మరోసారి వ్యాఖ్యలు చేశారు. "నాకు మంత్రి పదవి ఇవ్వడానికి సమీకరణాలు కుదరలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అంటున్నారు. ఏ సమీకరణలు కుదరలేదు. మనసుంటే మార్గం ఉంటుంది. నాకు మంత్రి పదవి రాకుండా ఎవరు పుల్ల పెడుతున్నారు" అని ప్రశ్నించారు. వారి వ్యవహార శైలి ఒడ్డు దాటే వరకూ ఓడ మల్లయ్య, ఒడ్డు దాటాక బోడి మల్లయ్యలా ఉందని విమర్శించారు. "సమీకరణాలు కుదరలేదంటు న్నారు. మరి, తొమ్మిదిమంది ఎమ్మెల్యేలున్న ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులుండగా, 11 మంది ఎమ్మెల్యేలున్న నల్లగొండకు ముగ్గురు మంత్రులుంటే తప్పా..?" అని ప్రశ్నించారు. తమ అన్నదమ్ముళ్లం తక్కువోళ్లమేం కాదని, ఇద్దరికీ ఇద్దరమేనని, గట్టి వాళ్లమేనని చెప్పారు.

# పాత డ్రయర్.. నిర్వహణా లేదు!

**తుప్పు పట్టినా సిగాచీ యాజమాన్యం పట్టించుకోలేదు..**

**12 ఏళ్ల నాటి స్ప్రే డ్రయర్ పేలడంతోనే ప్రమాదం**

**అగ్నిమాపక శాఖ ఎన్వోసీ తీసుకోలేదు**

**ప్రమాదకర పరిశ్రమలో తీవ్రమైన లోపాలు**

**యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమాదం**

**విచారణ కమిటీ నివేదికలో వెల్లడి**



**హైదరాబాద్, ఆగస్టు 12:** పాశమైలారంలోని సిగాచీ రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత కంపెనీ యాజమాన్యానిదేనా? ప్రమాదకరమైన పరిశ్రమ అని తెలిసినా.. నిర్లక్ష్యంగా వ్యవహరించారా? అంటే విచారణ కమిటీ నివేదిక అవుననే అంటోంది. జూన్ 30న సిగాచీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించిన సంగతి తెలిసిందే. 41 మంది ఘటనా స్థలంలోనే మృతిచెందారు. 35 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. సీఎం రేవంత్ ఆదేశాల మేరకు ఈ ఘటనపై విచారణకు కమిటీని ఏర్పాటు చేశారు. జూలై 5న కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. అది మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసు, పరిశ్రమలు, అగ్నిమాపక శాఖ, వైద్యఆరోగ్యం, టీజీఐఐసీ, కాలుష్య నియంత్రణ మండలి, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థలు జరిపిన విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలను ఈ నివేదికలో వెల్లడించారు. ఔషధ తయారీల్లో ఉపయోగించే మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ (ఎంసీసీ)ను ఈ కంపెనీ తయారుచేస్తోంది. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం ఇది రెడ్ క్యాటగిరీ పరిశ్రమ. తీవ్రమైన కాలుష్యంతోపాటు ప్రమాదాలు జరిగే అవకాశమూ ఎక్కువే. అయినప్పటికీ భద్రతా చర్యలు తీసుకోవడంలో కంపెనీ యాజమాన్యం విఫలమైందని నివేదికలో పేర్కొన్నారు. ఎంసీసీ తయారీ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. చెక్క గుజ్జును 120 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద రియాక్టర్‌లో వేడి చేశాక ఫిల్టర్ చేస్తారు. తర్వాత 80% నీటితో స్లర్రీగా మారుస్తారు. దీన్ని అటామైజర్ ద్వారా స్ప్రే డ్రయర్‌కు పంపుతారు. హాట్ ఎయిర్ జనరేటర్‌తో ఉత్పత్తి చేసిన వేడి గాలిని డ్రయర్‌లోకి పంపుతారు. ఇక్కడ ఉష్ణోగ్రత 205 డిగ్రీలుంటుంది. ఎంసీసీ తయారీ ప్రక్రియలో డ్రయర్ పాత్ర అత్యంత కీలకం. ఇలాంటి యంత్రాల వద్ద ప్రమాద అవకాశాలూ ఎక్కువే కాబట్టి నిపుణులు, సుశిక్షితులైన వారికే ఇక్కడ బాధ్యతలు అప్పగించాలి. యాజమాన్యం ఈ విషయాలను పట్టించుకోలేదు. 12 ఏళ్ల క్రితం గుజరాత్ నుంచి తెప్పించిన డ్రయర్‌నే ఇప్పటికీ ఉపయోగిస్తున్నారు. డ్రయర్ నిర్వహణా సరిగా లేదు. ఇది పేలడం వల్లే ప్రమాదం జరిగింది. మండే స్వభావమున్న ముడిసరుకు భారీగా ఉండడంతో ప్రమాదం తీవ్రత పెరిగింది. పేలుడును నిరోధించే వెంట్‌లు, భద్రతా వాల్వ్‌లు లేవు. పాత డ్రయర్, కొన్ని చోట్ల తుప్పు పట్టినా యాజమాన్యం గుర్తించలేదు. రెడ్ క్యాటగిరీ పరిశ్రమ అయినప్పటికీ సిగాచీ సంస్థ.. అగ్నిమాపక శాఖ నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్వోసీ) పొందలేదు. కనీస భద్రతా ప్రమాణాలూ పాటించలేదు. 1991లో పాశమైలారం పంచాయతీ నుంచి భవన ప్రణాళిక ఆమోదం పొందిన కంపెనీ.. తర్వాత ఎన్నడూ సవరించిన భవన ప్రణాళిక ఆమోదం తీసుకోలేదని నివేదికలో వెల్లడించింది.

## ఏపీలో పరిశ్రమ ఏర్పాటు..

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త సెమీ కండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే ఈ యూనిట్లను ఒడిశా, పంజాబ్‌లో సైతం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం మొత్తం రూ.4,600 కోట్ల నిధులను కేటాయించింది. మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో మెట్రో రైలు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో భాగంగా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ దశలో రూ. 5,801 కోట్ల వ్యయంతో 11.65 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు కింద రూ. 8,146 కోట్లు కేటాయించాలని భావించింది. దీనిని 72 నెలల్లో పూర్తి చేయాలని గడువు విధిస్తూ కేబినెట్ నిర్ణయించింది.

## ఓట్ల చోరీపై..సినిమా ఇంకా ఉంది

**ఒక వ్యక్తికి ఒక ఓటు' విధానం రాజ్యాంగానికి మూలస్తంభం**

**ఈసీ అమలు చేయడం లేదు**

**అందుకే మేం రాజ్యాంగ రక్షణకు పోరాడుతున్నాం: రాహుల్ గాంధీ**

**లోక్‌సభను రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి: అభిషేక్ బెనర్జీ**




**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఎన్నికల కమిషన్ (ఈసీ)పై ఓట్ల చోరీ ఆరోపణలను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ మరింత తీవ్రతరం చేశారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు' అనేది రాజ్యాంగానికి మూల స్తంభమని.. ఈ వ్యవహారంలో ఈసీ తన విధి నిర్వర్తించడం లేదని ధ్వజమెత్తారు. సోమవారం ఈసీ ప్రధాన కార్యాలయానికి పాదయాత్రగా బయల్దేరిన ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. మంగళవారం పార్లమెంటు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'సినిమా ఇంకా ఉంది (పిక్చర్ అభీ బాకీ హై)' అని హెచ్చరించారు. కేవలం ఒక్క నియోజకవర్గంలోనే ఓట్ల చోరీ జరుగలేదని.. చాలా ఓట్ల ఇలా జరిగిందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో ఓ పద్ధతి ప్రకారం చేశారని.. ఇది ఈసీతో పాటు తమకూ తెలుసని చెప్పారు.

'గతంలో ఇందుకు ఆధారాల్లేవు. ఇప్పుడు సాక్ష్యాలు ఉన్నాయి. ఒక వ్యక్తికి ఒకే ఓటు అనేది రాజ్యాంగ మూలస్తంభం. దానిని అమలుచేయాల్సిన ఈసీ ఆ పనిచేయడం లేదు. అందుచేత మేం రాజ్యాంగ రక్షణకు పూనుకున్నాం. దీనిని కొనసాగిస్తాం' అని స్పష్టంచేశారు. బిహార్ ఓటర్ల జాబితాలో మింతా దేవి అనే మహిళ వయసును 124 ఏళ్లుగా ఈసీ పేర్కొనటమే గాక, ఆమె తొలిసారి ఓటుహక్కు పొందినట్లుగా చెప్పడాన్ని ప్రస్తావించారు.

# ప్రభుత్వ ఎండోమెంట్ భూములు అన్యక్రాంతం కాకుండా చూడాలి

**వీరభద్ర స్వామి ఆలయ భూములు ఉష్ కాకి - పట్టింపు లేని పాలకమండలి**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**




**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి ఆగస్టు 12,**

మండల కేంద్రంలోని ఆలయ భూములు ప్రభుత్వ భూములను గుర్తించి వెంటనే హద్దురాళ్లు వేయాలని తాసిల్దార్ విజయ ను కోరినట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో తాసిల్దార్ విజయకు వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయానికి సంబంధించిన భూములు అన్యాక్రాంతం అవుతున్న, అయ్యే ప్రమాదం ఉందని తెలిసినా కూడా ఆలయ పాలకమండలి నిద్రపోతున్నారని, దేవాలయ ఈవో, ఎవరు కూడా పట్టింపు లేకుండా ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు కూడా అన్యకానంత అవుతున్న రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు మండిపడ్డారు. ఇప్పటికైనా స్వామివారి భూములు గుర్తించి స్టిచింగ్ వేయాలని కోరారు. మండల కేంద్రంలో హరిత హొటల్, ఎస్సీ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వముల ను గుర్తించడంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని అన్నారు. వెంటనే ప్రభుత్వ భూములను గర్తించి హద్దురాళ్లు బాతాలని కోరారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి హరితహారం హొటల్కు ఎస్సీ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, బస్వ శ్రీనివాస్, బొల్లం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేయాలి

**గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారికి టిక్కెట్లు ఇవ్వాలి - స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం ఆసన్నమైంది**

**కాంగ్రెస్ పార్టీ గిరిజన సంఘం నాయకుడు డాక్టర్ వీరన్న నాయక్**



**తొవ్వా న్యూస్ ప్రతినిధి, కురవి ఆగస్టు 12,**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువత కు ఎక్కువ సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ మండల పార్టీ గిరిజన సంఘం నాయకులు డాక్టర్ వీరన్న నాయక్ జిల్లా పార్టీని మండల పార్టీని కోరుతామని తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ చదువుకున్న యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు ఇస్తే యువతకు ప్రాధాన్యం ఇచ్చినట్టు ఉంటుందని ఇచ్చిన సీట్లు అన్ని కూడా విజయం సాధించేందుకు యువత కృషి చేస్తారని ఆయన తెలిపారు. అందుకు ఇప్పుడు నుంచి గ్రామస్థాయిలో గ్రామ పార్టీ నాయకులు సిద్ధంగా ఉంటూ ప్రజలను ఎప్పటికప్పుడు పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ల లేకపోతే స్థానిక సంస్థల్లో కొన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో ఆ పథకాన్ని మనం ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోయామని అన్నారు. అయినా కూడా ప్రజలు పార్టీ చేసే పనులను గమనిస్తూ ఆస్వాదిస్తున్నారని తెలిపారు. గిరిజన గ్రామపచాయతీల్లో యువతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని మండల పార్టీని కోరినట్లు ఆయన తెలిపారు. టిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని కప్పు సాసర్ లాంటివని అన్నారు. లోపాయికర్ ఒప్పందం కుదుర్చుకోవడంలో రెండు గిన్నిస్ బుక్ రికార్డుల్లో ఉన్నాయని ఎద్దేవా చేశారు.

# గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయి

**గ్రామ యువత స్వచ్ఛంద సేవలో పాల్గొనాలి - మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకుందాం**

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిశెట్టి వేణు**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి ఆగస్టు 12,**

స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో గ్రామాలు పరిశుభ్రంగా చేసుకుంటే అంటూ వ్యాధులు ప్రబలకుండా గ్రామం, ఆరోగ్యంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మలిశెట్టి వేణు అన్నారు. మంగళవారం సిరోలు మండలంలోని కొత్తూరు సి గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపుమేరకు స్వచ్ఛత పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఐక్యత తోటే మన పల్లె మన ప్రగతి అవుతుందని అన్నారు. గ్రామంలోని ప్రజలు యువత ఐక్యమత్యంగా గ్రామాన్ని స్వచ్ఛందంగా పరిశుభ్రం పరుచుకోవాలని అప్పుడే గ్రామంలోని ప్రజలందరూ చిన్నపిల్లలు పెద్దలు ఆరోగ్యంగా ఉంటారని, గ్రామాలు పారిశుధ్యం లోపించి అపరిశుభ్రంగా ఉంటే దోమలు పెరిగి అంటువ్యాధులు ప్రబులుతాయని వాంతులు విరోచనాలు జ్వరాలు డెంగ్యూ మలేరియా ఇలాంటి రోగాలు త్వరగా వ్యాప్తి చెందుతాయని అన్నారు. చెట్లు ఎక్కువగా ఉంటే చల్లటి వాతావరణంలో రోగాలు రాకుండా ఉంటాయని అన్నారు. గ్రామంలో 10 రోజులు పాటు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ పది రోజుల్లో గ్రామాన్ని పరిశుభ్రం చేస్తూ సైడ్ కాలువల్లో పూడిక, చెత్తాచెదారం లాంటివి తీసి పరిశుభ్రం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. వచ్చే నెల నుంచి నెలలో మూడు రోజులు గ్రామ పరిశుభ్రతకు యువత సమయం కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగడాల కృష్ణారెడ్డి. చిప్పరపల్లి వెంకన్న. రాయబారపు వినయ్. ఎల్లయ్య. సుధాకర్. వినయ్. మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయండి

**పీఆర్టీయు టీఎస్ జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి**

**తొవ్వ,కేసముద్రం, ఆగస్టు 12:**

పీఆర్టీయు టీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న పెన్షన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని పీఆర్టీయు టీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి నేతృత్వం లో మంగళవారం మండలంలోని జడ్పీహెచ్ఎస్,ఎంపీపీ ఎస్ కల్వల, కల్వల మోడల్ స్కూల్, జడ్.పి.హెచ్. ఎస్,ఎంపీపీ ఎస్ తాళ్లపూస పల్లి, జడ్.పి.హెచ్.ఎస్ కేసముద్రం స్టేషన్, జడ్.పి.హెచ్.ఎస్,ఎంపీపీ ఎస్ పెనుగొండ నందు నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ... మన రాష్ట్ర నాయకత్వం, ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపుమేరకు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ సాధించడానికై సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాదు లోని ఇందిరా పార్కు వద్ద జరిగే పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయ లోకం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సంక్షేమం కోసం పిఆర్టియు టిఎస్ సంఘం అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రస్తుతం ఉపాధ్యాయులకు పిజిహెచ్ఎం, ఎస్ఏ, పీఎస్ హెచ్ఎం ప్రమోషన్లు ఇప్పించే విధంగా పీఆర్టియు టీఎస్ కృషి చేసిందని, గతంలో 30 శాతం పీఆర్సి వచ్చేలా పీఆర్టియు టీఎస్ రాష్ట్ర నాయకత్వం కృషి చేసిందని, ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా మెరుగైన పీఆర్సీ వచ్చేలా, పెండింగ్ డిఏ లు మంజూరు అయ్యేలా కృషి చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంఘం కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. టీజీఎంఎస్ అధ్యాపకుల ప్రధాన సమస్యలైన 010 పద్దు ద్వారా వేతనాల మంజూరు, సిపిఎస్ మ్యాచింగ్ గ్రాంట్ పెండింగ్స్, ఆరోగ్య భద్రత కు సంబంధించిన సమస్యలని మన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సాధించుకునేలా జిల్లా, రాష్ట్ర శాఖ పక్షాన కృషి చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్ తెలిపారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయు టీఎస్ ధ్యేయం అన్నారు. మండలంలో సంఘ సభ్యత్వ నమోదు అధిక సంఖ్యలో చేసి జిల్లాలో అగ్రగామిగా నిలవాలని అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న పెన్షన్ విద్రోహ దినానికి ఉపాధ్యాయ మిత్రులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్ధన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అసోసియేట్ అధ్యక్షులు హరికృష్ణ, సీనియర్ సభ్యులు లక్ష్మణమూర్తి, జెల్ల రాజు, కె. రాజు, పిఆర్ఏఎస్ఈ టి వర్కింగ్ ప్రెసిడెంట్ కపిల్ రెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు




**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, ఆగస్టు,12:**

మన అభిమాన నాయకులు అభివృద్ధి ప్రదాత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో బుధరావుపేట గ్రామానికి సీఎంఆర్ఎఫ్ 10 చెక్కులు 2,58500 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండిరావడంజరిగింది .లబ్ధిదారులు చెడిపాక గౌతమ్, యాకుబ్బి, కొమ్ము హైమ, బానోతు యాకమ్మ, చందా బి, కొమ్ము గోపిజ, గౌస్య, బండి అస్మిత, చెడిపాక అరుణ, కోడి మౌనిక,రావడం జరిగింది. వీటిని బుధరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లా గౌడ్ ,ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి షేక్. లాల్ సాహెబ్ . మండల కార్యదర్శిపులిగిల్లనాగరాజు,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ నెంబర్ గిరగని నర్సయ్య కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్. ఖాదర్ పాషా, ప్రధానకార్యదర్శి నరగాని సమ్మయ్య, కార్యదర్శి కోడిశ్రీశైలం,మాజీవార్డ సభ్యులు షేక్.చాంద్ పాషా, మహాలక్ష్మి వెంకన్న, ఇందిరమ్మ కమిటీసభ్యులుకోడిశ్రీనివాస్, సీనియర్ నాయకులు పసునూరి వెంకన్న (పులి)పసునూరి.రవి, కొమ్ము ఐలయ్య, యువజన కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు షేక్. నజీర్, యూత్నా యకులు అక్రమ్, గణేశ్,తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడచడమే

**కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షుడు మరియు నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరి బాబు**



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, ఆగస్టు,12:**

స్వతంత్ర భారతదేశంలో భారత రాజ్యాంగం కల్పించనా ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వంతొ కుమ్మక్కై దుర్వినియం చేస్తున్న కచేర పనిని ఎండగడుతూ నిన్న ఎఐసిసి అగ్ర నాయకులు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టినా పార్లమెంటు టు ఈసీ ధర్నా, ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా చేపట్టిన ధర్నాని,నీరుగారిచే విధంగా రాహుల్ గాంధీ ఇండియా కూటమి నాయకుల్ని అరెస్టు చేయడం చట్ట విరుద్ధం. ఎందుకంటే ప్రజాస్వామ్య దేశంలో ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరు ఉంది, అని బిజెపి ప్రభుత్వం గమనించాలి, దేశంలో రాహుల్ గాంధీ వస్తున్నటువంటి ఆదరణ చూసి ఓర్వలేకనే బిజెపి ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలకుపాటుపడుతుంది .రాహుల్ గాంధీ స్పష్టంగా ఓటు చోరీ అయినావి అని లెక్కలతో సమానంగా సోషల్ మీడియాలో పత్రికా ముఖంగా చెప్పారు .రాహుల్ గాంధీ కి సమాధానం చెప్పలేక ఈసీ మరియు బిజెపి ప్రభుత్వం ఆడుతున్నటువంటి దొంగాటలను భారత దేశ ప్రజలందరూకూడా చూస్తున్నారు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి మధ్యవారధిగాఉండాల్సి నటువంటి ఎన్నికల కమిషన్ ఇటువంటి వాటికి దోహదం పడితే ఇక ప్రజాస్వామ్యం ఎక్కడ బ్రతుకుతుంది. ప్రజాస్వామ్నికూని చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వానికి ఈసీకి తగిన గుణపాఠం చెప్పాలని భారతప్రజలందరూ కోరుకుంటున్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ

**గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు**




**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, ఆగస్టు,12:**

మన అభిమాన నాయకులు అభివృద్ధి ప్రదాత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో బుధరావుపేట గ్రామానికి సీఎంఆర్ఎఫ్ 10 చెక్కులు 2,58500రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండిరావడంజరిగింది .లబ్ధిదారులు చెడిపాక గౌతమ్, యాకుబ్బి, కొమ్ము హైమ, బానోతు యాకమ్మ, చందా బి, కొమ్ము గోపిజ, గౌస్య, బండి అస్మిత, చెడిపాక అరుణ, కోడి మౌనిక,రావడం జరిగింది. వీటిని బుధరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లా గౌడ్ ,ఖానాపూర్ మండల ప్రధాన కార్యదర్శి షేక్. లాల్ సాహెబ్ . మండల కార్యదర్శిపులిగిల్లనాగరాజు,నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ నెంబర్ గిరగని నర్సయ్య కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్. ఖాదర్ పాషా, ప్రధానకార్యదర్శి నరగాని సమ్మయ్య, కార్యదర్శి కోడిశ్రీశైలం,మాజీవార్డ సభ్యులు షేక్.చాంద్ పాషా, మహాలక్ష్మి వెంకన్న, ఇందిరమ్మ కమిటీసభ్యులు కోడిశ్రీనివాస్,సీనియర్ నాయకులు పసునూరి వెంకన్న (పులి)పసునూరి .రవి, కొమ్ము ఐలయ్య, యువజన కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు షేక్. నజీర్, యూత్నాయకులు అక్రమ్, గణేశ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

**కేసముద్రం లయన్స్ క్లబ్‌నూతన భవన ఆవిష్కరణ, నూతన కమిటీ ప్రమాణ స్వీకారం**

**లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్. సుధాకర్ రెడ్డి**

**తొవ్వ,కేసముద్రం ,ఆగస్టు 12**

:ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని, సేవా కార్యక్రమాల్లో ప్రతి సభ్యుడు చురుకుగా పాల్గొనాలని,ప్రజల అవసరాలు గుర్తించి,వాటి పరిష్కారానికి కృషి చేయడం మన క్లబ్ అసలైన ధ్యేయమని లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.సుధాకర్ రెడ్డి అన్నారు.కేసముద్రంలో నూతనంగా నిర్మించిన లయన్స్ భవన్ ను ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి సోమవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం 21వ కమిటీ ఇన్స్టాలేషన్ వేడుకను కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా కేసముద్రం లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా రెండోసారి మామిడి అశోక్, కార్యదర్శిగా డా.బానోతు మోహన్ నాయక్, కోశాధికారిగా రాపోలు శ్రీనివాస్ తోపాటు కమిటీ బాధ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు సామాజిక సేవలో మరింత చురుకుదనం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.ఇక్కడి క్లబ్ సొంత భవనాన్ని నిర్మించుకోవడం సభ్యుల ఐక్యత,సేవా గుణానికి నిదర్శనమని అన్నారు. ఇక్కడ భవనాన్ని నిర్మించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.అనంతరం లయన్స్ భవన్ కోసం స్థల దాతలు, సహకారం అందించిన డాక్టర్ కటకం చంద్రశేఖర్,చిర్ర యాకాంతంగౌడ్,మామిడి అశోక్,మారం సమ్మిరెడ్డి చిన్నాల కట్టయ్యలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.హరికిషన్ రెడ్డి, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. కె.రాజేందర్ రెడ్డి,జిఎంటి మెంబర్స్ శారద,రేవూరి రమణారెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ ప్రకాశం, డాక్టర్ పాలడుగు కిరణ్ కుమార్,జోనల్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి, రీజనల్ చైర్మన్ సుభాష్, అనుముల వెంకటేశ్వర్లు, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కే.చంద్రశేఖర్,ప్రోగ్రామ్ చైర్మన్ చిర్ర యాకాంతం గౌడ్, కో-ఛైర్మన్ చందా గోపీ, కరివేదుల కృష్ణారెడ్డి,రావుల నవీన్ రెడ్డి,లక్కాకుల సత్యనారాయణ,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పలు ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీలు



**తొవ్వ,కేసముద్రం,ఆగస్టు 12:**

కేసముద్రం మండలంలో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టాప్పో ఉప్పరపల్లి క్రాస్ లో గల తనిఖీ ఓలం, బస్వారాజం ఎరువుల దుకాణాన్ని మంగళవారం తనిఖీ చేసి,షాప్ లో గల యూరియా నిలువలను స్వయంగా పరిశీలించారు. ఈ మేరకు వారు స్టాక్ రిజిస్టర్, బ్యాలెన్స్,పి ఓ ఎస్ మిషన్ బాలన్స్,గోడం బ్యాలెన్స్,స్టాక్ బోర్డు వివరాలు ఇన్వైస్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టాప్పో మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎవరైనా యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేసినా,అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులకు పిఓఎస్ మిషను మరియు ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే యూరియాను,ఇతర ఎరువులను సప్లై చేయాలని వారు కోరారు.నియమ నిబంధనలు అతిక్రమించిన ఎరువుల డీలర్ల పై నిత్యవసరం వస్తువుల చట్టం 1955 మరియు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్కులు,ఇన్వైస్లు,స్టాక్ బోర్డులు అప్డేట్ చేయాలని వారు సూచించారు.కేసముద్రం మండలంలో ప్రైవేటు దుకాణాల వద్ద 90 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతులు,నానో యూరియాను పైపాడుగా పిచికారి చేసి వివిధ పంటలలో మంచి పంట దిగుబడులను పొందాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో,తాసిల్దార్ కేసముద్రం గుండు వివేక్,మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి. వెంకన్న,స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళీధర్ రాజ్, ఇంచార్జ్ ఎంపీడీవో హరి ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి కె. రవివర్మ పాల్గొన్నారు.

# PRCని వెంటనే ప్రకటించి అమలు చెయ్యాలి

**తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ**

**తొవ్వ, ఇబ్రహీంపట్నం, ఆగస్టు 12**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలం లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం :తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (TPUS) ఈ రోజు మండలం లో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించింది.దీనిలో భాగంగా TPUS జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ మాట్లాడుతూ " పెండింగ్ లో ఉన్న DA లు, బిల్లులు వెంటనే చెల్లించాలని PRC ని వెంటనే ప్రకటించి అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యలను మరియు SSA లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరడం జరిగింది. అదే విధంగా 2003 DSC ద్వారా ఎంపికైన వారికి వెంటనే పాత పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2008 DSC వారికి సత్వరమే జీతాలు చెల్లించాలని, CPS ని రద్దు చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో



TPUS మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, జిల్లా కార్యదర్శి శంకర్, మండల ఉపాధ్యక్షులు శ్రీహరి, మండల కార్యవర్గ సభ్యులు శ్రీమతి నాగ లక్ష్మి , నరహరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ ఓటర్ చోరీపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి: సిపిఎం



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :ఆగస్టు 12**

బీహార్ లో కేంద్ర ఎన్నికల కమిషన్ అక్రమంగా లక్షలాది ఓట్లను తొలగించడాన్ని నిరసిస్తూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్ర సంస్థ అనే విషయాన్ని విస్మరించిన భారత ఎన్నికల సంఘం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తుందని అన్నారు. భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని ఏ పార్టీకి అనుబంధంగా పని చేయొద్దని బీహార్లో కేంద్ర ఎన్నికల సంఘం చేసిన పని దేశంలో రాజ్యాంగ సంస్థలు నిర్వీర్యం అయినాయి అనడానికి సంకేతం అని వారన్నారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఓటు ఆయుధమని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు జులై 27న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పత్రిక ప్రకటనల మేరకు 7.24 కోట్ల ఎన్యుమరేషన్ ఈ నమోదు పత్రాలు సేకరించబడి రిజిస్టర్ లో పేర్లు ఉండగా. 2025 జూన్ 24న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు ఉన్నాయనిన్నారు. ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 7.24 కోట్ల అని చెబుతున్నారని 65.6 లక్షల ఓట్లు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇంత మంది శాశ్వతంగా వలసపోయారని ఎలా నిర్ధారణకు వచ్చారని ఎన్నికల కమిషన్ను ప్రశ్నించారు. ఈ వ్యవహారం చూస్తుంటే ఎన్నికల సంఘం బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తూ దేశంలో బిజెపి అన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషిస్తుందని వారు అన్నారు. బీహార్ రాష్ట్రంలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో 0 ఇంటి నెంబర్లతో 2.92లక్షల ఓటర్లు ఉన్నారనిన్నారు. బిజెపి దేశంలో అధికారంలోకి రావడానికి ఇలాంటి తప్పుడు పద్ధతులను అవలంబిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, నాయకులు బావండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్, గొరిగే సోములు, మునికుంట్ల లెనిన్,గంటపాక శివకుమార్, శానగొండ రామచంద్రం, ఆముద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, గాదెకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో విస్తృతంగా పోలీసుల తనిఖీలు

**తొవ్వ, కేసముద్రం, ఆగస్టు 12:**

మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్, ఇంటికన్నె రైల్వే స్టేషన్ లో పోలీసులు మంగళవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో రద్దీ గల ప్రదేశలైన రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్, పలు రద్దీ ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు తనిఖీలు



చేపట్టడం జరిగిందని ఎస్సై మురలీధర్ రాజ్ తెలిపారు. ఈ తనిఖీల్లో బాంబు స్క్వాడ్ బృందం, స్పెషల్ పార్టీ తో పాటు పిఎస్ఐ నరేష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొవ్వ,కేసముద్రం, ఆగస్టు 12:**

కేసముద్రం శాఖ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధి స్థానిక భక్త అభయాంజనేయ స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ ( స్థాపన దివాస్) కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సంఘటన ప్రముఖ లక్ష్మయ్య, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కంచు సురేందర్, ఉపాధ్యక్షులు పదిదల కర్ణాకర్ రావు, కార్యదర్శి మధుకర్, సహాయ కార్యదర్శి గుండు దామోదర్, కమిటీ సభ్యులు గుంజ శ్రీనివాసరావు, పింగిలి రాజేందర్ ,ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణ్ కుమార్ శర్మ, అర్చకులు భాస్కర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందుచేత**



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: ఆగస్టు 12**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని మంగళవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ కి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 18న భువనగిరి కోట మీద సోమవారం ఉదయం 10:30 కు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ సానుకూలంగా స్పందించి హాజరవుతాని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య గౌడ్ ,సుధాకర్ గౌడ్, పంజాల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 20న రామన్నపేటలో జరిగే జానపద -సాంస్కృతిక జాతరను జయప్రదం చేయండి

**ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్**



యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి బీఆగస్టు 12

ఆగస్టు 20,21 రామన్నపేటలో జరిగే ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి జానపద- వీధి నాటకోత్సవాలు, కళా ప్రదర్శనలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నారం గ్రామంలో డప్పు కళాకారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ వృత్తి కళాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి సబ్బండ కళారూపాల ప్రదర్శన చేయడం జరుగుతుంద ౕన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రామన్నపేటలో గ్రామీణ కళాకారులను జిల్లా వ్యాప్తంగా అనేక మందిని ఏకం చేసి జానపద జాతర నిర్వహించడం జరుగుతుందని. జానపద వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గ్రామీణ కళాకారులకు కనీసం గుర్తింపు లేదని వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులను అందించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వస్తున్న పాశ్చాత్య విష సంస్కృతి మూలంగా గ్రామీణ కళలు పట్టుతప్పుతున్నాయని. విష సంస్కృతి నేటి యువత మెదళ్ళను కబలిస్తుందని వాపోయారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎన్నారం డప్పు కళాకారుల నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన గ్రామ అధ్యక్షులుగా దేశపాక నరేష్, కార్యదర్శిగా దేశపాక ప్రవీణ్, ఉపాధ్యక్షులు బిక్షం సహాయ కార్యదర్శిగా గణేష్, మొత్తం 25 మందితో గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి గంటెపాక శ్రీకృష్ణ, మండల నాయకులు తుర్కపల్లి నరేష్, మజ్జూరి సాయికుమార్, బూడిద ఆదిత్య మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఎల్బీనగర్‌లో గ్యాంగ్ వార్

**తొవ్వ : 12 ఆగష్టు,ఎల్బీనగర్ ప్రతినిధి**



హైదరాబాద్ ఎల్బీనగర్ లో గ్యాంగ్ వార్ జరిగింది.ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న కాలేజీ విద్యార్థులు.శుక్రవారం రోజు జరిగిన ఘటన. ఆలోస్యంగా వెలుగులోకి వచ్చింది. కొట్టుకున్న వాళ్లంతా అవినాష్ కాలేజీ విద్యార్థులు అని గుర్తించారు. సీసీ కెమెరాలో రికార్డు అయిన దాడి దృశ్యాలు. గ్యాంగ్ వార్ పై కేసు నమోదు చేసిన ఎల్బీనగర్ పోలీసులు. మొత్తం 15 మందిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# కేసముద్రంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటన

**నాణ్యతలేని కల్తీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి - జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**తొవ్వ, కేసముద్రం, ఆగస్టు12:**
నాణ్యతలేని కల్తీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని మహబూబాబాద్ (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. మంగళవారం జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు.రైతులకు నాణ్యత లేని కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల కేంద్రంలోని ఓలం బస్వరాజం ఎరువుల షాపులో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ,ఎరువుల స్టాక్ వివరాల రిజిస్టర్ ను, ఆన్లైన్ ద్వారా కేటాయించిన స్టాక్ వివరాలు, ఎరువుల తేదీ తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు,ప్రస్తుత సీజన్ కు అనుగుణంగా రైతులకు ఎరువులు విత్తనాలు అందించాలని కృత్రిమ కొరత సృష్టించకూడదని సంబంధిత డీలర్లు ఆదేశించారు,ఆన్లైన్ ద్వారా మాత్రమే రైతుల వివరాలు సేకరించి ఎరువులను విత్తనాలనువిక్రయించాలన్ని విక్రయించిన ఎరువులకు సంబంధించి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలన్నారు ప్రతి షాపు ముందు ఎరువుల స్టాక్ వివరాల బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని,ప్రస్తుతం వానకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయిలో సంబంధిత వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు అందించాలని, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయం తో కలిసి పని చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రజలకు సీజనల్ అనుగుణంగా అందించే వైద్య కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు,కేసముద్రం మున్సిపల్ పరిధిలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, డంపింగ్ యార్డ్, అంతర్గత పనులు పూర్తి చేయాలనిపట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహాయం తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గుండు వివేక్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్, మండల వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్ శివరాం, ఎస్సై మురళీధర్ రాజ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా పిఎసిఎస్ డైరెక్టర్ సతీష్ జన్మదిన వేడుకలు

**తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 12**
మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన నెల్లికుదురు సహకార సంఘం డైరెక్టర్ రావుల సతీష్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ రాష్ట్ర కార్యదర్శిపెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా నేతలు ఆకుతోట సతీష్, వెన్నం క్రాంతి రెడ్డి లతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవలో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుళ్ల వెంకన్న, నాయకులు గుగులోతు రాము నాయక్, కొప్పు శ్రీనివాస్,



దాసరి ప్రకాష్, మాదరి ప్రశాంత్, మద్దెల యాదగిరి గౌడ్, గట్టు సుధాకర్ గౌడ్, గడ్డమీది వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయంపై బిజెపి మండల శాఖ తిరంగ యాత్ర



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి , ఆగస్టు 12:**
ఆపరేషన్ సిందూర్ విజయంపై బిజెపి పెద్దపల్లి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో , తిరంగా ర్యాలీ యాత్ర ప్రారంభించారు. చీకరాయిలో ప్రారంభమై భోజన్నపేట, హనుమంతునిపేట, ధర్మాబాద్ ,ముత్తారం ,గౌరెడ్డిపేట ,రాఘవపురం మీదుగా పెద్దపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత సాయుధ దళాల పట్ల పౌరుల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరచే రాజకీయేతర ఉద్యమంల దేశవ్యాప్తంగా చేపడుతున్న తిరంగ యాత్రను పెద్దపల్లి మండలంలో నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయ పతాకం చేత పట్టుకొని యాత్ర నిర్వహించమని. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల పట్ల గౌరవాన్ని వ్యక్తపరిచే విధంగా ఈ యాత్ర కొనసాగింది అన్నారు.ఈ యాత్ర మండల స్థాయిలో స్థానిక ప్రజల భాగస్వామ్యంతో యాత్రను సమ్మిళితంగా, శాంతియుతంగా, క్రమశిక్షణతో నిర్వహించాము అన్నారు. భారత సైనికుల సేవలను గౌరవించేందుకు బిజెపి కార్యకర్తలు,జాతీయవాదులు ఈ యాత్రలో చురుకుగా పాల్గొని దేశభక్తిని చాటారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలరపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్రావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, మండల ఉప అధ్యక్షులు సబ్బు మల్లయ్య, మెడగొని శివయ్య, కార్యదర్శులు రెడ్డి శ్రీకాంత్, శిలారపు మహేష్, మేకల తిరుపతి పడాల శ్రీనివాస్ పడాల వీరేశం బుర్ర సదానందం,పూరెల్ల రాజేశం, బోదాసు అంజి, తాళ్ల సతీష్, గుడ్ల సతీష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ముంజ రాజేందర్, ఆనందరావు, వేల్పుల సురేందర్, వేల్పుల హరీష్, నక్క శ్రీనివాస్, లింగయ్య, ఒక్క అంజి పలువురు పాల్గొన్నారు

# కరీంనగర్ బిసి గర్జనకు వేలాదిగా తరలి వెళ్దాం

## పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12:**
బీసీ బిడ్డలుగా ప్రతి ఒక్కరు కరీంనగర్ లో ఈనెల 14వ తారీఖున జరిగే బిఆర్ఎస్ పార్టీ బీసీ గర్జనకు తరలి వెళ్లాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కార్యకర్తల నియోజకవర్గస్థాయిలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుండి వేలాదిగా కరీంనగర్ లో జరిగే బీసీ గర్జనలో పాల్గొనాలని, కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న అన్యాయాలను ప్రజలందరికీ తెలియజెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బిసి లకు ఇచ్చిన 42% రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో లేదని, ఆర్డినెన్స్, ధర్నాలు అంటూ కాలం వెళ్లబుచ్చి, చివరకు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యాక బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామంటూ చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. ఈ విధంగా బీసీలకు అన్యాయం చేసి వారి తప్పిదాలను, చేతగానితనాన్ని ప్రతిపక్ష పార్టీల పైకి నెట్టివేసే క్రమంలో తప్పుడు ప్రచారాలను బీసీ బిడ్డల్లోకి పంపిస్తుందని, గ్లోబల్ ప్రచారాలు చేస్తుందని, వాటిని తిప్పి కొట్టి వాస్తవాలను తెలియజెప్పే దిశలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ బీసీ గర్జనకు పిలుపునిచ్చిందని, ఈ గర్జన కార్యక్రమానికి బీసీ బిడ్డలు పెద్ద ఎత్తున పెద్దపల్లి నియోజకవర్గం నుండి వేలాదిగా తరలివెళ్లి బీసీ గర్జనను విజయవంతం చేయాలన్నారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారికంగా కాకున్నా, అనధికారికంగా 50 శాతానికి పైగా బిసి బిడ్డలకు స్థానిక సంస్థల ఎలక్షన్ లో అవకాశం కల్పించిందన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గాలలో అన్ని కులాల వారికి అవకాశం తీసుకువచ్చిన ఘనత బి ఆర్ఎస్ ప్రభుత్వానిదే అని కొనియాడారు. 50 సంవత్సరాలకే గౌడన్నలకు, చేనేత కార్మికులకు పెన్షన్ కల్పించిన ఘనత కేసిఆర్ బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్నిదని పేర్కొన్నారు. యాదవులకు గొర్లు, ముదిరాజులకు చేప పిల్లలు, రజకులకు, నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్తు ఇలా అనేక కార్యక్రమాలను బీసీ బిడ్డల అభివృద్ధి కోసం తీసుకువచ్చింది బి ఆర్ఎస్ ప్రభుత్వం మని పేర్కొన్నార

ఇలా అన్ని విషయాలలో బీసీలకు ఎంతో ప్రాధాన్యత, మరోవైపు వారి అభివృద్ధి కోసం కార్యక్రమాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని, కానీ దానిని మనం చెప్పుకోలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈరోజు బీసీల కోసం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకున్నాకాంగ్రెస్ పార్టీ ప్రతిక్షణం అబద్ధాలతో, అసత్యాలు ప్రచారం చేస్తుందని, కానీ ఆనాడు మనం బీసీల అభివృద్ధి కోసం చేసిన వాస్తవాలను కూడా ప్రచారం చేసుకోలేదన్నారు.

# రాబోయే 2 రోజుల పాటు అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం

**అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో**

**పాటించాల్సిన అప్రమత్తత పాటించాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు -12:**
రానున్న 2 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు 13,14 తేదీలలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. అత్యంత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జర్గకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 12,**
**భారీ వర్షాల** నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13 నుండి 17 వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ సూచనల మేరకు ముందు జాగ్రత్త చర్యగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షాల నేపథ్యంలో సహాయం కోసం 0878 2997247 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. కంట్రోల్ రూమ్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -12**
జిల్లాలో నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీస్ పరేడ్ మైదానంలో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని, అటెండెన్స్ తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో వివిధ శాఖల ద్వారా స్టాళ్ల ప్రదర్శన చేపట్టాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రసంగం రూపొందించాలని అన్నారు. దేశ భక్తి గేయాలతో కూడిన నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాల క్రింద ఏర్పాటు చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ వీలుగా పోలీస్ పరేడ్ మైదానంను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని కలెక్టర్ సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు ఆగస్టు 14 లోపు పంపాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్య అతిథి సందేశం అందించేందుకు వీలుగా స్పీచ్ కాపీ రూపకల్పనకు ప్రతి శాఖ క్లుప్తంగా నివేదికలను డి.పి.ఆర్.ఓ కు అందజేయాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకల డయాస్ , సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. స్వాతంత్ర్య వేడుకలకు స్వాతంత్ర్య సమర యోధులను ఆహ్వానించాలని అన్నారు. జిల్లాలో నేత కార్మికులు , ప్రాముఖ్యమైన వ్యక్తులు వేడుకలకు హజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖ వారి కార్యాలయంలో వేడుకల నిర్వహించి, జిల్లాలో జరిగే వేడుకలకు హజరు కావాలని అన్నారు. పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఏఎన్ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే శిభిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.స్వాతంత్ర్య వేడుకల అవసరమైన మేర త్రాగు నీటి క్యాన్లు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రూమర్లను నమ్మకండి



జయాపజయాలకు అతీతంగా కెరీర్‌లో దూసుకుపోతున్నది తెలుగమ్మాయి శ్రీలీల. ప్రస్తుతం ఆమె హిందీలో 'ఆషికీ 3' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. కార్తీక్ ఆర్యన్ ఇందులో కథానాయకుడు. ఈ సినిమాలోని శ్రీలీల పాత్ర విషయంలో బీ టౌన్‌లో ఓ రూమర్ మొదలైంది. వివరాల్లోకెళ్తే. రీసెంట్‌గా విడుదలైన 'సైయారా' చిత్రం ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఇందులో హీరోయిన్ ఆల్జిమర్ వ్యాధితో బాధపడుతుంటుంది. అక్కడ్నుంచే కథ మలుపు తిరుగుతుంది. ప్రస్తుతం శ్రీలీల నటిస్తున్న 'ఆషికీ 3' కథ కూడా దాదాపు ఈ తరహాలోనే సాగుతుందనేది ఆ రూమర్ సారాంశం. దీనిపై ఇటీవల శ్రీలీల స్పందించింది. "సైయారా'కూ మా సినిమాకూ ఏ సంబంధమూ లేదు. కథానుగుణంగా ఇందులో నాకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవు. అవన్నీ రూమర్లు. నమ్మకండి' అంటూ చెప్పుకొచ్చారు శ్రీలీల. ఆమె కథానాయికగా తెలుగులో నటించిన 'మాస్ జాతర' ఈ నెల 27న విడుదల కానున్న విషయం తెలిసిందే.

# జానకి పేరుతో ఇబ్బందేమిటి?

అనుపమ పరమేశ్వరన్, సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో నటించిన 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' చిత్రానికి కేంద్ర సెన్సార్ బోర్డ్ అనుమతిని నిరాకరించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో 'జానకి' అనే పేరును మార్చాలని సెన్సార్ బోర్డ్ సూచించింది.

వేధింపులు, దాడి ఘటనలు ఎదుర్కొన్న ఓ మహిళ చేసే పోరాటం నేపథ్యంలో కోర్ట్‌రూమ్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో జానకి పాత్రను పోషించింది అనుపమ పరమేశ్వరన్. న్యాయవాదిగా సురేష్‌గోపి నటించారు. ప్రవీణ్ నారాయణ్ దర్శకుడు. కథానాయిక పాత్ర తీరుతెన్నుల దృష్ట్యా సీతాదేవికి మరో పేరైన జానకి పేరును ఆ పాత్రకు ఉపయోగించడం సబబుగా లేదని సెన్సార్ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో సెన్సార్ బోర్డ్ సర్టిఫికెట్ జారీచేయడంలో జాప్యాన్ని నిరసిస్తూ చిత్ర నిర్మాతలు కేరళ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో సెన్సార్ బోర్డ్ వైఖరిని హైకోర్టు తప్పుబట్టింది. గతంలో జానకి పేరుతో ఎన్నో సినిమాలు, పాత్రలు వచ్చాయని, అప్పుడులేని అభ్యంతరం ఇప్పుడెందుకని ప్రశ్నించింది. కేసు విచారణను ఈ నెల 30కి వాయిదా వేశారు. సెన్సార్ అభ్యంతరం వల్ల ఈ నెల 27న విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడింది.

## రాజీలేకుండా బతకడం
# అందరికీ సాధ్యంకాదు



'అణచివేయబడిన గొంతుల గురించి మాట్లాడటానికి ఓ గొంతు ఉంది. అది అందరికీ వినపడాలి. మనకు నచ్చినా నచ్చకపోయినా వారి మాటలు వినాల్సిన అవసరం ఉంది. లేకుంటే ప్రపంచంలో ఏకపక్షధోరణి పెరిగిపోయి రాబోవు తరాలు సంకుచితంగా తయారవుతాయి. ఓ అభిప్రాయాన్ని, సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లే తీరులో నారాయణమూర్తిగారికున్న నిబద్ధత, నిజాయితీని ఎవరూ ప్రశ్నించలేరు. అది ఆయన సొంతం. ఆ నిబద్ధత నచ్చే ఇక్కడకు వచ్చాను' అన్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. స్నేహ చిత్ర పిక్చర్స్ పతాకంపై స్వీయ దర్శకత్వంలో ఆర్.నారాయణమూర్తి తెరకెక్కించిన 'యూనివర్సిటీ(పేపర్‌లీక్)' చిత్రం ఈ నెల 22న ప్రేక్షకుల ముందుకురానుంది. మంగళవారం ఈ సినిమాను వీక్షించిన దర్శకుడు త్రివిక్రమ్ పైవిధంగా స్పందించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 'ఈ సినిమాలో పేపర్ లీకేజీతో పాటు విద్యాబోధన ఏ మాధ్యమంలో జరగాలి? విద్యార్థులు జాబ్ క్యాలెండర్ కోసం నిరీక్షించడం, లంచాలు ఇచ్చి ఉద్యోగాలు తెచ్చుకోవడం వంటి అనేక ఆలోచింపజేసే అంశాలను చర్చించారు. రెండు గంటల పాటు సినిమాను పట్టుసడలకుండా నడిపించారు. ఆర్.నారాయణమూర్తిగారిలా ఏ విషయంలోనూ రాజీలేకుండా బతకడం అందరికీ సాధ్యంకాదు. నావల్ల కూడా కాదు. నేను చాలాసార్లు రాజీపడ్డాను. అలా బ్రతకడం అంత తేలిక కాదు. అందుకే ఈరోజు ఆయన కోసం ఇక్కడకు వచ్చాను' అన్నారు. విద్యను ప్రైవేట్ మాఫియా కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి జాతీయం చేయాలనే అంశాన్ని చర్చిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించానని ఆర్.నారాయణమూర్తి పేర్కొన్నారు. ఆర్.నారాయణమూర్తి, వైస్.కృష్ణేశ్వరరావు, తిరుపతి నాయుడు, విజయ్ కుమార్ తదితరులు నటించిన ఈ చిత్రానికి పాటలు: గద్దర్, జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ, మోటపలుకుల రమేష్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, సంగీతం, దర్శకత్వం, నిర్మాత: ఆర్.నారాయణమూర్తి.

# అంతా అభూతకల్పన

కొంతకాలం క్రితం ప్రియాంక చోప్రా మాట్లాడిందంటూ ఓ వార్త సోషల్ మీడియాలో బాగా వైరలైంది. తను ఏం మాట్లాడింది? అనే విషయానికొస్తే.. 'అబ్బాయిలు తాము పెళ్లాడబోయే అమ్మాయిల్లో చూడాల్సింది వర్జినిటీని కాదు. వ్యక్తిత్వంలో ఒరిజినాలిటీని. వర్జినిటీ అనేది ఒక్క రాత్రిలో పోతుంది. కానీ సభ్యత, సంస్కారం జీవితాంతం ఉంటాయి' అని ప్రియాంక ఎక్కడో మాట్లాడిందంటూ ఓ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అయ్యింది. దీనిపై రీసెంట్‌గా ప్రియాంక స్పందించింది. 'అసలు ఆ మాటలు నావి కావు. ఆ విధంగా నేను ఎక్కడా మాట్లడలేదు. అంతా అభూతకల్పన. ఇతరుల దృష్టిని ఆకర్షించేందుకు అసత్య వార్తలను సృష్టించడం, తద్వారా ఫేమస్ కావాలనుకోవడం ఇప్పుడు పరిపాటైపోయింది. ఇలాంటి వార్తలను చదివేముందు ఒకటికి పదిసార్లు చెక్ చేసుకోవాల్సిన అవసరం రీడర్లకు ఎంతైనా ఉంది. ఆన్‌లైన్‌లో వచ్చే ప్రతి వార్తను నమ్మొద్దు'అంటూ చెప్పుకొచ్చింది ప్రియాంక చోప్రా.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# ఒడ్డు దాటేవరకు ఓడ మల్లయ్య..

# ఒడ్డు దాటాక బోడి మల్లయ్య

- మేము ఇద్దరం గట్టోళ్లమే..మా ఇద్దరికిస్తే తప్పేంటి?
- నాడు మాటిచ్చినప్పుడు తెల్వదా ....
- ఖమ్మం లో ముగ్గురు మంత్రులు వున్నారు ..నల్గొండలో ఉంటే తప్పేంటి
- రాజగోపాల్ రెడ్డి సంచలన వాక్యాలు

**తొవ్వ ,సంస్థాన్ నారాయణపూర్,ఆగస్ట్ 10:**



ఒడ్డు దాటేవరకు ఓడ మల్ల య్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా పరిస్థితి ఉందని నాడు అధికారంలోకి రావడానికి కోమటిరెడ్డి బ్రథర్స్ కు హామీల మీద హామీలు ఇచ్చారు నేడు మోఖం చాటేస్తున్నారు . తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉంటే.. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్లగొండ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉంటే తప్పేంటని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మునుగోడు మండలం ఎలగలగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ సత్యం తో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తనను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా తాము ఇద్దరం అన్నదమ్ముల మని, పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా అన్నదమ్ములమని అంటూ ప్రశ్నించారు. అని పేర్కొన్నారు. అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని, ఇద్దరికి మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని అన్నారు.ఆలస్యమైనా ఓపికపడుతున్నా...తనకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని రాజగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి పదవి ఇచ్చినప్పుడే ఇవ్వండి కానీ అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి నిధులు ఆపొద్దనివిజ్ఞప్తి చేశారు . సమీకరణాలు ఎందుకు కుదరటం లేదని అంటున్నారని, అయితే పదవి రాకుండా ఎవరు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఆలస్యమైనా సరే తాను ఓపిక పడుతున్నాని చెప్పారు. మునుగోడు నియోజ కవర్గం వెనుకబడి ఉందని, ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే కానీ తన కోసం కాదన్నారు

## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. హైదరాబాద్ విద్యార్థిని మృతి

**– రెస్టారెంట్‌లో భోజనం చేసి వస్తుండగా కారును ఢీకొట్టిన ట్రక్కు**

**– అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసిన శ్రీజ**

**తొవ్వ ప్రతినిధి ఆగస్ట్ 12:**



అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని శ్రీజ వర్మ దుర్మరణం చెందింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి ఆమె తన అపార్ట్‌మెంట్ నుంచి భోజనం కోసం కారులో రెస్టారెంటుకు వెళ్లింది. తిరిగి వస్తుండగా కారును ఒక ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీజ తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ప్రమాదం జరిగిన సమయంలో ఆమె స్నేహితురాలు కూడా కారులో ఉన్నట్లు సమాచారం. శ్రీజ వర్మ అమెరికాలో ఎంఎస్ పూర్తి చేసింది. సిద్దిపేట జిల్లా రామారుకల గ్రామానికి చెందిన శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజ వర్మ, శ్రేయ వర్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ కుటుంబం హైదరాబాద్‌కు వలస వచ్చింది. వారు మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీకృష్ణనగర్‌లో నివాసముంటున్నారు. శ్రీనివాస్ వర్మ డ్రైవర్‌గా పని చేస్తుండగా, ఆయన భార్య ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తోంది. చిన్నకూతురు శ్రేయా వర్మ కూడా ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లింది.





## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**– భారీ వర్ష సూచన.. అలర్ట్ అయిన అధికారులు**

**తొవ్వ ప్రతినిధి ఆగస్ట్ 12:**

: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. అయితే.. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అ ది, కా ం ు ల ు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు.



## నిరుద్యోగులు నిరసన... గాంధీభవన్ ముట్టడి




**తొవ్వ ,ప్రతినిధి,ఆగస్ట్ 12:**

తెలంగాణలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యో గాల భర్తీ చేపట్టాలని కోరుతూ నిరుద్యోగులు నిరసన చేపట్టారు. 2లక్షల ఉద్యోగాల సాధనకై ఇవాళ చలో గాంధీ భవన్ కార్యక్రమానికి పిలు పునిచ్చారు. దీంతో ఈ ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద హై టెన్షన్ వాతావరణం నెల కొంది. ఉదయం నుంచే భారీ పోలీసులు మో హరించారు. ఈ నేపథ్యంలోనే గాంధీ భవన్ ముట్టడికి పలువురు నిరుద్యోగులు యత్నించారు. అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. నోటిఫికేషన్లు విడుదల చేయాలని గాంధీ భవన్ వినతి పత్రం అందజేయడానికి వచ్చామని నిరుద్యోగులు చెబుతున్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈ సందర్భంగా నిరుద్యోగులు డిమాండ్ చేశారు. 20 వేల మెగా డీఎస్సీ, బీపీఓలో ఖాళీగా ఉన్న 6 వేల ఉద్యోగాలు, ఆర్థికశాఖ అనుమతితో క్లి యర్గా ఉన్న పవర్ సెక్టర్లో 5368, 20 వేల పోలీసు శాఖ ఖాళీలు, పాత నోటిఫికేషన్ సంబంధం లేకుండా గ్రూప్ 1, 2, 3 ఉద్యోగాల కు తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయాలని నిరు ద్యోగులు డిమాండ్ చేశారు. ఆందోళనకారు లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం బార్ కౌన్సిల్ ఎన్నికల బరిలో....

**హైకోర్టు న్యాయవాది నర్రి స్వామిలి**

**తొవ్వ, చౌటుప్పల్ ,ఆగస్టు 12.:**



రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల పరిష్కరించాలని అనేక సామాజిక ఉద్యమాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలంగాణ సామాజిక చైతన్యత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిల భారతీయ న్యాయవాద సంయుక్త ఆదివక్త మంచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి చౌటుప్పల్ కోర్టు కి వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొ%అఱ% నారాయణపురం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో న్యాయవాదుల సమస్యలు పరిష్కారం కోసం యువకులు రాజకీయ చైతన్యం కోసం న్యాయవాదులు కూడా రాజకీయ రంగంలో రాణించాలని అఖిల భారతీయ స్థాయిలో న్యాయవాదులను చైతన్య పరుస్తున్నాం కాబట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి న్యాయవాది మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటును మాకు వేసి గెలిపించవలసిందిగా ప్రార్థిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోల మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ గర్జన సభ వాయిదా వేసిన బీఆర్ఎస్

**– భారీ వర్ష సూచన నేపథ్యంలో వాయిదా**

**తొవ్వ ప్రతినిధి ఆగస్ట్ 12:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కథన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కథనభేరి సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. అసలు అయితే ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కథన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తొలుత నిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది.

# సైబర్ నేరాల్లో తెలంగాణ టాప్


- సైబర్ నేరాల్లో దేశంలోనే తెలంగాణకు అగ్రస్థానం
- జాతీయ సగటు కంటే పది రెట్లు అధికంగా క్రైమ్ రేటు
- వెల్లడించిన జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సీఆర్‌బీ)
- నేరాల కట్టడికి కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు


**తొవ్వ ప్రతినిధి ఆగస్ట్ 12:**
సైబర్ నేరాల విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధికంగా అప్రతిష్ఠను మూటగట్టుకుంది. దేశవ్యాప్తంగా నమోదవుతున్న సైబర్ క్రైమ్ రేటుతో పోలిస్తే తెలంగాణలో దాదాపు 10 రెట్లు అధికంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ షాకింగ్ విషయాలను జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్‌సీఆర్‌బీ) మంగళవారం విడుదల చేసిన 2022 మధ్యంతర డేటా వెల్లడించింది. ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ రేటు సగటున 4.8 శాతంగా ఉండగా, తెలంగాణలో ఇది 40.3 శాతంగా నమోదైంది. దీంతో ఈ జాబితాలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. దక్షిణాది రాష్ట్రాల్లోనే సైబర్ నేరగాళ్లు ఎక్కువగా క్రియాశీలంగా ఉన్నట్లు ఈ నివేదిక సూచిస్తోంది. తెలంగాణ తర్వాత కర్ణాటక రెండో స్థానంలో ఉంది. ఇతర రాష్ట్రాల విషయానికొస్తే, మహారాష్ట్రలో సైబర్ క్రైమ్ రేటు 6.6 శాతంగా నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 4.4, అసోంలో 4.9, ఉత్తరప్రదేశ్, ఒడిశాలలో 4.3 శాతం చొప్పున ఉంది. పెద్ద రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ కేవలం 0.4 శాతం క్రైమ్ రేటుతో మెరుగైన స్థానంలో నిలవడం గమనార్హం. కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఢిల్లీ 3.2 శాతం, పుదుచ్చేరి 3.9 శాతం క్రైమ్ రేటుతో సైబర్ నేరాలకు హాట్‌స్పాట్‌లుగా మారాయి. ఢిల్లీ పోలీసుల డేటా ప్రకారం, 2024లో సైబర్ మోసాల ద్వారా ఢిల్లీ వాసులు రూ. 817 కోట్లు నష్టపోయారు. 2025లో జూన్ 30 నాటికి మొదటి ఆరు నెలల్లోనే రూ. 70.64 కోట్లు కోల్పోయారు.దేశంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఇటీవల లోక్‌సభకు తెలిపారు. ఇందులో భాగంగా 'ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్' ఏర్పాటు చేశామని, ఆన్‌లైన్‌లో ఫిర్యాదుల కోసం 'నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్' ప్రారంభించామని వివరించారు. దీంతో పాటు, మహిళలు, చిన్నారులపై జరిగే సైబర్ నేరాలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు పోలీస్ విభాగాల్లో ప్రత్యేక యూనిట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



# మూసీలో పెరిగిన వరద ప్రవాహం మూసారాంబాగ్ వంతెనపై రాకపోకలు బంద్

- వంతెన పైనుంచి రాకపోకలను నిలిపివేసిన పోలీసులు
- అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్?నగర్ వెళ్లే వాహనాల దారి మళ్లింపు
- రాకపోకలకు అంతరాయంపై ప్రయాణికుల అసంతృప్తి





**తొవ్వ ప్రతినిధి ఆగస్ట్ 12:**
హైదరాబాద్ నగరంలో కురిసిన భారీ వర్షాలకు అంబర్‌పేట్ వద్ద మూసారాంబాగ్ వంతెన పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. రోజురోజుకూ వరద ప్రవాహం పెరగడం వల్ల బ్రిడ్జిపై వాహనాల రాకపోకలను ట్రాఫిక్ పోలీసులు నిలిపివేశారు. అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే వాహనదారులను దారి మళ్లించారు. మలక్‌పేట్ నుంచి ముసారాంబాగ్ బ్రిడ్జి మీదుగా అంబర్‌పేట్ పరిసర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులను కూడా దారి మళ్లించారు. వర్షాకాలంలో తీవ్రమైన సమస్యగా : మలక్‌పేట్ నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకున్నారు. మూసారాంబాగ్ బ్రిడ్జి పైనుంచి వరద నీరు ప్రవహించిన ప్రతిసారీ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వాహనదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్త నడకన సాగడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వంతెన పనులు మొదలు పెట్టి దాదాపు రెండేళ్లయినా కేవలం 20 శాతమే పూర్తవడం గమనార్హం.

**మూసీలో పెరిగిన వరద ప్రవాహం – మూసారాంబాగ్ వంతెనపై రాకపోకలు బంద్**

మూసీ నదిపై ముఖ్యమైన ప్రాంతాల్లో 15 వంతెనల నిర్మాణానికి ప్రణాళిక జరగ్గా, కేవలం రెండుచోట్లే పనులు మొదలయ్యాయి. వాటిలో ఓ చోట పనులు అర్ధాంతరంగా నిలిచిపోగా, మిగిలిన ఒక్క పనిని కూడా జీహెచ్‌ఎంసీ సకాలంలో పూర్తి చేయలేక నానా అవస్థలు పడుతోంది. మూసారాంబాగ్‌లో రెండేళ్ల కిందట హైలెవల్ బ్రిడ్జి పనులు మొదలవగా ఇప్పటికీ కేవలం 20 శాతం పనులే జరిగాయి. నత్తనడకన సాగుతున్న పనులతో అంబర్‌పేట్, మలక్‌పేట్ మధ్య రాకపోకలు సాగించే వాహనదారులు చినుకు పడితే అంతే నరకం చూస్తున్నారు. వాహనదారులు అదనంగా 5 కిలో మీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. జంట జలాశయాల నుంచి మూసీలోకి నీటిని వదిలినప్పుడు నదిలోని ప్రవాహం ముసారాంబాగ్ బ్రిడ్జి అంచునుతాకేది. పాతకాలం బ్రిడ్జి అయినందున వరద ఉధ్ధృతి పెరిగిన ప్రతి సందర్భంలోనూ ట్రాఫిక్ పోలీసులు ఆ మార్గంలో వాహనాల రాకపోకలను నిలిపేసేవారు. ఇలాంటి పరిస్థితి మంచిరేవుల తదితర ప్రాంతాల్లో కూడా ఉంటుంది. సమస్య పరిష్కారానికి గత బీఆర్‌ఎస్ సర్కారు మూసీపై 15 చోట్ల ఎత్తయిన వంతెనలను నిర్మించేందుకు రూ.545 కోట్లతో ముందస్తు ప్రణాళికను సైతం సిద్ధం చేసింది.

సన్‌సిటీ, అత్తాపూర్, పీర్జాదిగూడ, మూసారాంబాగ్ ప్రాంతాల్లో బ్రిడ్జీల నిర్మాణానికి మట్టి పరీక్షలు కూడా పూర్తి అయ్యాయి. చివరకు మూసారాంబాగ్ వద్ద జీహెచ్‌ఎంసీ(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్), పీర్జాదిగూడలో హెచ్‌ఆర్‌డీసీఎల్ (హైదరాబాద్ రహదారుల అభివృద్ధి సంస్థ) పనులను చేపట్టాయి. అంతలో

# ఖజానా జువెలర్స్ లో దొంగల బీభత్సం... సిబ్బందిపై కాల్పులు

- ఆరుగురు సభ్యుల దొంగల ముఠా దాడి
- అసిస్టెంట్ మేనేజర్ పై కాల్పులు
- దొంగల కోసం గాలిస్తున్న 10 పోలీసు బృందాలు




**తొవ్వ ప్రతినిధి ఆగస్ట్ 12:**
హైదరాబాద్ శివారు చందానగర్ లో దొంగలు రెచ్చిపోయారు. చందానగర్ లోని ప్రముఖ నగల దుకాణం ఖజానా జువెలర్స్ లో దొంగలు దోపిడీకి యత్నించారు. దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో అడ్డుకున్న సిబ్బందిపై దాడి చేయడమే కాకుండా, కాల్పులు కూడా జరిపారు. ఈ కాల్పుల్లో సిబ్బందికి గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు రంగప్రవేశం చేయడంతో దొంగలు పారిపోయారు. పరారైన దొంగల కోసం పోలీసులు గాలిస్తున్నారు. గాయపడిన వారిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. దొంగలు తొలుత ఖజానా జువెలర్స్ గేట్ వద్ద ఉన్న సిబ్బందిని గాయపరిచి లోపలకు ప్రవేశించారు. ఆ తర్వాత షాపు లోపల ఎదురు తిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. లాకర్ కీ ఇవ్వడానికి నిరాకరించిన అసిస్టెంట్ మేనేజర్ సతీశ్ పై కాల్పులు జరిపారు. దీంతో ఆయన కాలులోకి ఒక బుల్లెట్ దూసుకెళ్లింది.షాపు లోపల నగలు ఉన్న స్టాల్స్ ను పగులగొట్టారు. తుపాకీతో సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఈ దొంగల ముఠాలో మొత్తం ఆరుగురు సభ్యులు ఉన్నట్టు సమాచారం. దొంగలు దొరికిన కాడికి దోచుకుని పరారయ్యారు. ఎక్కువగా వెండి వస్తువులు చోరీకి గురైనట్టు సమాచారం. దొంగలు జహీరాబాద్ వైపు పారిపోగా... జిల్లా సరిహద్దు పోలీసులను అధికారులు అప్రమత్తం చేశారు. పరారైన దుండగుల కోసం 10 ప్రత్యేక బృందాలతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో చందానగర్ లో భయానక వాతావరణం నెలకొంది.

# పుట్టినరోజు జరుపుకుని మరుసటి రోజే మృతి చెందిన ఆర్మీ జవాన్..!



**తొవ్వ ,ఖమ్మం ,ఆగస్ట్ 11:**
ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం సూర్య తండాలో విషాదం నెలకొంది. తండాకు చెందిన బానోతు అనిల్ ఆర్మీ జవాన్‌గా కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం తోటి జవాన్లతో పెట్రోలింగ్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు వాహనం లోయలో పడిపోయింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ అనిల్.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. ఈ మేరకు ఆర్మీ అధికారులు అనిల్ సోదరుడికి సమాచారం ఇచ్చారు. తమ సోదరుడు మరణంతో ప్రసాద్ స్పృహ తప్పి పడిపోయాడు అతన్ని అస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అనిల్ మరణ వార్తను కుటుంబంలో తల్లికి భార్యకు తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు.. ఆదివారం(ఆగస్టు 10) రోజున అనిల్, తన పుట్టినరోజుసందర్భంగా తోటి జవాన్లతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నాడు. కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి, తన భార్య, 7 నెలల బాబుతో సంతోషాన్ని పంచుకున్నాడు. ఈ ఆనందాన్ని పంచుకున్న మరునాడే ఆర్మీ వాహనం లోయలో పడి అనిల్ మృతి చెందడంతో తీవ్ర విషాదాన్ని నింపింద. ఈ విషయాన్ని తెలుసుకున్న తన కుటుంబ సభ్యులు స్నేహితులు గ్రామస్తులు కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు. సూర్య తండా గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. అనిల్ మృతి వారి కుటుంబానికే కాదుస్నేహితులకు, గ్రామానికి కూడా తీరని లోటని స్థానికులు అంటున్నారు. అనిల్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అనిల్ స్నేహితులు కోరుతున్నారు.

# నాగార్జున సాగర్‌కు పోటెత్తిన వరద 18 గేట్లు ఎత్తివేత



**తొవ్వ ప్రతినిధి ఆగస్ట్ 12:**
భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో కృష్ణా నదికి వరద పోటెత్తింది. జూరాల నుంచి మొదలుకుంటే నాగార్జున సాగర్ వరకు కృష్ణా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వరదకు నాగార్జున సాగర్ నిండు కుండలా మారింది. దీంతో అధికారులు ప్రాజెక్టు 18 గేట్లు 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 589.50 అడుగులుగా ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటినిల్వ 310.55 టీఎంసీలుగా ఉంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 1,86,624 క్యూసెక్కులుగా ఉంది.

# వాగ్ బక్రి టీ పౌడర్ యజమాని పరాగ్ దేశాయ్ కన్నుమూత





**తొవ్వ ,అంతర్జాల సేకరణ**
వాగ్ బక్రి టీ పౌడర్ యజమాని 60 దేశాలలో తన వ్యాపారా సామ్రాజ్యన్ని విస్తరించిన పరాగ్ దేశాయ్(49), ?2,000 కోట్ల విలువైన ఆస్తుల యజమాని గత వారం ఉదయం నడకలో వీధికుక్కలు అతనిపై దాడిచేయడం . వాటి నుండి తప్పించుకునే ప్రయత్నంలో, అతను జారిపడి, తల కు దెబ్బతగలడం తో , మెదడులో రక్తస్రావంతో అపస్మారక స్థితిలో పడి ఉండగా, కుక్కలు అతన్ని మరింత కరిచాయి. 7 రోజులు ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడిన విచారకరంగా మరణించాడు


తొవ్వ ముచ్చట్లు. విశ్లేషకుల అభిప్రాయాల మాలిక

# మనం మరిచిన తెలంగాణ వైతాళికులు

## పేదలకోసం రణభేరి మోగించిన "అనభేరి"






(అవి భూస్వామ్య పెత్తందారి పల్లెలు కరడుగట్టిన ఫ్యూడల్ వ్యవస్థకు మారుపేరు గా నిలిచి ప్రజలను బానిసలుగా చూస్తున్న రోజులు అడుగడుగునా వెట్టి తో ప్రజల మానా ప్రాణాలు దోచుకుంటూన్నా సందర్భా,లో ఓ దొర తన పాలేరు కొడుకు ను పశువులు కాయమని హుకుం జారీచేస్తే అదే దొర కొడుకు , పాలేరు కొడుకులు చదువుకోవాలని బడికి పంపి వెట్టి నిర్మూలనకూ వేగుచుక్కల తూర్పు న ఉదయించే తొలి కిరణం లా మెరిశారు )

దొర కొడుకు చిన్న దొర కావాలి కానీ పేద ప్రజలకు మహనీయుడు అయ్యాడు బానిసత్వాన్ని ఎదిరించి కొట్లాడి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసి నేటికీ తెలంగాణ షేర్ గా పిలవబడుతూ ఆయన వర్ధంతికి దేవుడికి జాతర చేసినట్టుగా జాతర చేస్తూ పుట్టువెంట్రుకలు తీయడం ఆనవాయితీగా వస్తుంది అయన అమరత్వం పై ఒగ్గు కథలు ,బుర్రా కథలు చెబుతూ నేటికీ అయన వీర గాథలు వినిపిస్తూనే వున్నారు ,అనభేరి జీవితాన్ని చదివిన ఎంతో మంది యువకులు విప్లవ మార్గాన్ని పట్టి పేదలకోసం అసువులు బాసారు ,అందులో మావోయిస్టు నేత కిషన్ జీ (మల్లోజుల కోటేశ్వర్ రావు ) ఒకరు అనభేరి తో ప్రేరణ తో బెంగాల్ నందిగ్రామ్ లో ఆదివాసీ గిరిజనులకు పెద్దఅన్న గా నిలిచి వీర మరణం పొందారు .

### అనభేరి జీవితం

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పొల్లంపల్లి గ్రామంలో 1910 ఆగస్టు 15వ తేదీన అనభేరి జన్మించాడు. తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు రాధాబాయి రెండో సంతానంగా జన్మించిన అయన పుట్టకముందే కుర్చీలు లో వుండే స్థాయి ఆకుటుంబానిది ,తండ్రి వెంకటేశ్వర రావు 400 ఎకరాల భూస్వామి, నిజాం సామంతులు దొరలు ప్రజల్ని పీడించి దోచుకునే కుటుంబంలో జన్మించిన, అనభేరి చిన్నప్పటి నుంచే పేద ప్రజలకోసం వారి కష్టాల్లో పాలు పంచుకునేవారు తండ్రి ప్రజల్ని బానిసలుగా చూస్తూ వెట్టి తో కడుపు మాడుస్తుంటే వారికీ తిండి గింజలు ఇవ్వాలని పట్టు బట్టి ధాన్య గారంలో గింజలను పంచేవారు . పేదల పక్షానే నిరంతరం ఆలోచించేవాడు ఇదంతా చిన్నవయసులోనే చుసిన తండ్రి కొడుకు విప్లవ భావజాలం మార్చాలని మరో కుమారుడు రమణరావు కి జత చేసి చదువు నిమిత్తం బయటకు పంపాడు . కరీంనగర్లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం మచిలీపట్నం వెళ్ళాడు అనభేరి. ఆ తర్వాత హైదరాబాద్ లోని రెడ్డి హాస్టల్ లో ఉంటూ చాదర్ఘాట్ హైస్కూల్లో పదవ తరగతి పూర్తి చేశారు విద్యార్థిగా ఉండగానే నిజాం వ్యతిరేక ఉద్యమాల్లోకి అడుగుపెట్టిన అనభేరి ఊర్లో సొంత కుటుంబం చేస్తున్న దౌర్జన్యాల్ని వ్యతిరేకించాడు కొడుకు వివాహం చేస్తే మారుతాడని నమ్మి అనభేరికి తన 27ఏట అప్పటి చెన్నూర్ తాహసీల్దార్ వెల్మల నారాయణ రావు, లక్ష్మీనర్సుబాయి గార్ల చిన్నకుమార్తె సరళా దేవి గారితో పెళ్లి చేశారు . సరళా దేవి గారు అనభేరి గురించి విని ఆయన ఆదర్శాలకు ఆకర్షితురాలై ఇంట్లో వాళ్ళను ఒప్పించి ఆయనను భర్త కావాలని కోరుకుంది అవడమే కాకుండా ఆ కాలంలో 8వ తరగతి వరకు చదువుకొని ఆమె అనభేరికి అన్ని విధాల సహకరించేవారు. భర్తతో పాటు మీటింగుల్లోనూ, సభల్లోనూ, ప్రతి కార్యక్రమంలో పాల్గొనేవారు. ఆంధ్ర మహాసభ కార్యక్రమాల్లో, సమావేశాల్లో వీరిద్దరూ పాటల రూపంలో ప్రజలను ఉత్తేజపరచేవారు. తమ ఇంటికీ వచ్చే లెక్కలేనంత మంది పార్టీ కార్యకర్తలకి





అన్నపూర్ణమ్మలా స్వయంగా పనివాళ్ళసాయం లేకుండా భోజనాలు సమకూర్చేది. జనానికి స్ఫూర్తి ప్రభాకర్ రావు గారైతే ఆయన స్ఫూర్తికి మూలం సరళాదేవి గారయ్యారు. పాలేరుల పిల్లలను బడిలో చేర్పించేవారు గ్రామంలో సహకార సంఘాలను ఏర్పాటు చేయించి రైతు మహాసభలు నిర్వహించారు కరీంనగర్లో చేనేత పరిశ్రమకు సంఘాన్ని స్థాపించి 30 వేల మందికి రేషన్ కార్డులు ఇప్పించారు హైదరాబాదులో జరిగిన నాలుగు ఆంధ్ర మహాసభలో కీలక పాత్ర పోషించాడు. బద్దం ఎల్లారెడ్డి పిలుపుతో 1947 సెప్టెంబర్ లో వందలాది మంది యువకులను సాయుధ పోరాటంలోకి వెళ్లారు అనభేరి ప్రభాకర్ రావు నాయకుడిగా ఉన్న దళం కరీంనగర్ జిల్లాలోని 40 గ్రామాల్లో పటేల్ పట్వారి వ్యవస్థ పై దాడులు నిర్వహించి పేద రైతులకు సంబంధించిన అప్పులు భూ రికార్డులను తగలబెట్టారు ఆయనను తెలంగాణ భగత్ సింగ్ గా పిలిచేవారు ఇటు భూస్వాములు అటు రజాకార్లను ఎదిరించిన అనబెరి నిజాం రాజుకు నిద్ర లేకుండా చేశాడు దీంతో నిజాం ప్రభుత్వం దిగివచ్చి ఆయనపై నిర్బంధం విధించడం పట్టించిన వారికీ 50 వేల రొక్కం బహుమానం గా ప్రకటించారు . దీనితో అజ్ఞాతంలోకి వెళ్లాడు రజాకర్లకు ప్రభాకర్ రావు ఎలా వుంటారో తెలియదు అందుకే ఆచూకీ చెప్పాలని జనాన్ని హింసించేవారు కొంతమంది నేనే ప్రభాకర్ రావు అని చెప్పి ముష్కరుల చేతిలో బలయ్యారు స్నేహితుడు భూపతి రెడ్డితో కలిసి ప్రభాకర్ రావు విజయవాడ చాందా శీరంచ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల్లో మిలిటరీ శిక్షణ ఇచ్చాడు మొదటి దళం ప్రభాకర్ రావు నాయకత్వంలో మందు గుండు కోసం పోలీస్ స్టేషన్ మీద మెరుపు దాడి చేసి అల్లూరి వారసత్వాన్ని పునికిపించుకున్నాడు. 1948 మార్చి 14 హుస్నాబాద్ కు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మహమ్మదాపూర్ లో అనభేరి షెల్టర్ తీసుకుంది ఆ గ్రామంలో పోలీస్ పటేల్ భోజనానికి పిలిచి ఆ విషయాన్ని నిజం సర్కార్కు చేరవేశాడు అప్పటికే తీవ్రంగా మండిపడుతున్న రజాకార్లు అనభేరి ప్రభాకర్ రావు దళం పై విరుచుకుపడ్డారు అయితే ఊరికి జనానికి నష్టం జరుగవద్దన్న ఆలోచనతో దళం మొత్తం ప్రాణాలు తెగించి గుట్టలోకి పారిపోయింది కొంతమంది తప్పించుకున్న ప్రభాకర్ కూడా తప్పించుకునే అవకాశం వచ్చినా పారిపోకుండా రజాకార్ల కాల్పులపై ఎదురుదాడి చేశాడు చాలాసేపు ఫైరింగ్ చేసి గుట్టల్లోకి వెళ్లిపోతున్న సమయంలో స్నేహితుడు భూపతిరెడ్డి గాయపడ్డాడు ప్రభాకర్ రావు ఓ చేత్తో కాలుకు కట్టుకడుతూనే మరో పక్క ఫైరింగ్ చేస్తూ రాజాకార్ల చేతిలో వీర మరణం పొందారు . మన గడ్డపై జరిగిన తొలి ఎన్కౌంటర్ ఇదే అయన తో పాటు 12 మంది సభ్యులు చనిపోయారు వారందరు శవాలను గుట్టపై ఉంచి ఈడ్చికొచ్చి అక్కడే సాముహిక దహనం చేశారు అనభేరి ఆంగి కోటును కట్టెకు కట్టి షేర్ మార్గయా అంటూ గ్రామాల్లో తిరిగారు. ప్రభాకర్ రావు మరణం యువతను కదిలించింది రజాకార్లకు వ్యతిరేకంగా అన్ని గ్రామాల్లో యువ సైనిక దళాలు ఏర్పడ్డాయి. ( ప్రతి ఏ టైం చనిపోయిన రోజు గుట్టలో మాత్రం పెద్ద జాతర జరుగుతుంది చుట్టుపక్క గ్రామాల ప్రజలు తరలివచ్చి పిల్లల పుట్టు వెంట్రుకలు తీసి అనబెరి జీవిత విశేషాలు ఆయన పోరాటం ఇప్పటికీ పల్లెల్లో బుర్రకథలు ఒగ్గు కథలు చెబుతూ ఉంటారు)

(అంతర్జాల సేకరణ )